క్లుప్తంగా

కదిలిన యంత్రాంగం.. గద్దెలపైనే వైద్యం


అచ్చన్నపల్లిలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

సాక్షి ఎఫెక్ట్

వేములవాడరూరల్: గ్రామాల్లో వైరల్ ఫీవర్‌తో జనం ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై ప్రభుత్వ వైద్య సిబ్బంది స్పందించి ప్రత్యేక గ్రామాలను గుర్తించారు. ఇందులో వేములవాడ మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే ప్రత్యేక క్యాంపులు నిర్వహించి బాధితులకు పరీక్షలు చేసి మందులను అందజేస్తున్నారు. హన్మాజీపేట పీహెచ్‌సీ పరిధిలో డా.దివ్య ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండలంలోని అచ్చన్నపల్లి, బాలరాజుపల్లి గ్రామాల్లో ఇంటింటికి పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను అక్కడే అందజేశారు.

జిల్లెల్లలో కాంగ్రెస్ పార్టీ జెండా పండగ


బైక్ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి: మండలంలోని జిల్లెల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, తంగళ్లపల్లి అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ టోని ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం, మంత్రి కేటీఆర్‌పై విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు గ్యారంటీలను గూర్చి వివరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వ పథకాలు


మండల పరిషత్‌లో వృద్ధులకు పరికరాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

వేములవాడరూరల్: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో ఎందరో నిరుపేదలకు అండగా నిలుస్తున్నాయని వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్ అన్నారు. మండలంలోని చెక్కపల్లి, మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వయోవృద్ధులకు ట్రైసైకిళ్లు, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్న కొడుకులే కన్న వారిని పట్టించుకోని రోజుల్లో సీఎం కేసీఆర్ పెద్ద కొడుకుగా కులాలకు, మతాలకు అతీతంగా చీరలను పంచడం ఏ రాష్ట్రంలో లేదన్నారు. వృద్ధాప్యంలో ఇబ్బందులు పడుతున్న 52 మంది వయోవృద్ధులకు సహాయ పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏశ వాణి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తిరుపతి, ఐసీడీఎస్ సీడీపీవో ఎల్లయ్య, సూపర్‌వైజర్ నిర్మలాదేవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుమ బాల్‌రెడ్డి, ఎంపీటీసీ మల్లారం తిరుపతి, పర్యవేక్షకులు రమేశ్, సర్పంచులు అడ్డిక జైపాల్‌రెడ్డి, కట్కం మల్లేశం, తిరుపతి, సుమన్, కట్కం చంద్రయ్య పాల్గొన్నారు.

అందుబాటులో.. డయాలసిస్ సేవలు

వేములవాడఅర్బన్: వేములవాడ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతంలో డయాలసిస్ రోగులకు వ్యయప్రాయాసలు తప్పాయి. దీప్ చంద్ డయాలసిస్ సెంటర్‌తో (డీసీడీసీ) చేసుకున్న ఒప్పందం ప్రకారం రూ.80 లక్షలతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, ఆగస్టు 8న రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఆగస్టు 18 నుంచి డయాలసిస్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ ప్రాంతం నిరుపేద రోగులు సిరిసిల్ల, కరీంనగర్‌తో పాటు దూరప్రాంతాలకు వెళ్లడం తప్పింది.

- వేములవాడ ఏరియా ఆసుపత్రిలో కేంద్రం ఏర్పాటు
- రోగుల వ్యయప్రయాసాలు దూరం
- రోజుకు 15 మందికి డయాలసిస్


వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రం

రోజూ మూడు షిఫ్టుల్లో..

ఈ డయాలసిస్ కేంద్రంలో ఏడుగురు సిబ్బంది ఉన్నారు. ఒక డయాలసిస్ ఇన్‌చార్జి, ఇద్దరు టెక్నీషియన్లు, ఇద్దరు స్టాఫ్‌నర్సులు, ఒక కంప్యూటర్ ఆపరేటర్, ఒక వార్డెన్ ఉన్నారు. ఈ డయాలసిస్ కేంద్రంలో నెఫ్రాలజీ బృందం వైద్యులతో కోఆర్డినేషన్ చేసుకుంటూ రోగులకు వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు. రోజుకు మూడు షిఫ్టులుగా ఒక్క రోజుకు 15 మందికి డయాలసిస్ చేస్తున్నారు. దినం తప్పి దినం డయాలసిస్‌కు వస్తున్నారని, మొత్తం ఇప్పటికీ 30 మంది రోగులు సేవలు పొందుతున్నారని తెలిపారు. ఈ డయాలసిస్ రోగులు వేములవాడ, వేములవాడ రూరల్, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, కొడిమ్యాల మండలాల నుంచి వస్తున్నారు.

డయాలసిస్ కేంద్రంలో రోగుల వివరాలు

నెల	రోగుల సంఖ్య
ఆగస్టు 18 నుంచి 31 వరకు	74
సెప్టెంబర్ 1 నుంచి 23 వరకు	194

ఆరోగ్యశ్రీలో ఉచితంగా..

డయాలసిస్ రోగులలో తెల్లరేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారికి ఉచితంగా సేవలందిస్తున్నారు. ఒక్కరికి రక్తం శుద్ధి చేయాలంటే సుమారుగా 4 గంటల సమయం పడుతుంది. ప్రవేటు ఆసుపత్రిలో డయాలసిస్ చేసుకుంటే రూ.4 వేలు ఖర్చు అవుతుంది. ఇక్కడ ఉచితంగా డయాలసిస్ చేయడమే కాకుండా మందులు అందిస్తున్నారు. అలాగే డయాలసిస్ రోగులకు ఒకరికి నెలకు 6 రక్తం వృద్ధిచెందే ఇంజక్షన్లు ఉచితంగా ఇస్తున్నారు. ఒక సంవత్సరం బస్సు పాస్ ఉచితం, రూ. 2 వేలు పింఛన్ అందిస్తున్నారు.

దూర ప్రయాణం తప్పింది



డయాలసిస్ కేంద్రం ప్రారంభం అయినప్పటి నుంచి ఇక్కడికి వస్తున్నాం. అంతకుముందు హైదరాబాద్, సిరిసిల్లకు వెళ్లాం. ఇప్పుడు దూర ప్రయాణం తప్పింది. ఇక్కడే డయాలసిస్ చేయించుకుంటున్నాం. – ప్రమీల, వేములవాడ

దినం తప్పి దినం వస్తున్నా



డయాలసిస్ కేంద్రానికి దినం తప్పి దినం వచ్చి డయాలసిస్ చేసుకుంటా. ఐదేళ్లగా డయాలసిస్ చేసుకుంటున్నా. వేములవాడలో ఏర్పాటు చేయడంతో దూరం వెళ్లాలనే ఇబ్బంది తప్పింది.
– చంద్రయ్య, వేములవాడ

నాలుగేళ్లవుతోంది



నాలుగేళ్లగా డయాలసిస్ చేసుకుంటున్నా. ఇంతకుముందు సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో చేసుకున్నా. ఇప్పుడు ఇక్కడికి వస్తున్నా. ఇక్కడ అన్ని వసతులు బాగున్నాయి. – ఎర్రం శ్రీనివాస్, అనుపురం

మూడు షిఫ్టులు నడుస్తున్నాయి



డయాలసిస్ కేంద్రంలో మూడు షిఫ్టులు నడుస్తున్నాయి. రోగులు పెరిగితే మరో షిఫ్టు చేస్తాం. ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డు ఉన్నవారికి ఉచితంగా చేస్తున్నాం. రోజుకు 15 మందికి డయాలసిస్ చేస్తున్నాం.
– అనిల్, ఇన్‌చార్జి, డయాలసిస్ కేంద్రం

సమాచారం

అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లీష్ పోస్టుకు అతిథి అధ్యాపకుల నియమకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నోడల్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 9న ఉదయం 10.30 గంటలకు కళాశాలలో దరకాస్తు చేసుకోవాలన్నారు. అదే రోజు ఇంటర్వ్యూ కూడా ఉంటుందాన్నారు.

నియామకం

మాజీ సర్పంచుల సంఘం కార్యవర్గం

తంగళ్లపల్లి: మండల కేంద్రంలో తెలంగాణ మాజీ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు దేవయ్య ఆధ్వర్యంలో మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవుని సుజాత నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా తీగల దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా వాసాల వెంకట్రామిరెడ్డి, కోశాధికారి చిలివేరి రాజేశ్వరిరాజు, సంయుక్త కార్యదర్శి అలువాల సుగుణ లక్ష్మణ్, కార్యదర్శి గజ్జెల స్వామి, ముఖ్య సలహాదారులుగా గుర్రం సత్తయ్య, ఆసాని సత్యనారాయణరెడ్డి ఎన్నికయ్యారు.

కార్యవర్గం

గంభీరావుపేట: కాంగ్రెస్ పార్టీ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు పార్టీ అధ్యక్షుడు హమీద్ తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శిగా బిచ్చాల రాజిరెడ్డి, కార్యదర్శిగా తుడుం ప్రశాంత్, లింగన్నపేట గ్రామశాఖ అధ్యక్షుడిగా కాస శ్రీనివాస్, ఎస్సీ సెల్ గ్రామశాఖ అధ్యక్షునిగా మహేశ్‌ను నియమించినట్లు తెలిపారు.

మెరుగైన వైద్య సేవలందించాలి



గంభీరావుపేట: వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఎంపీపీ వంగ కరుణ అన్నారు. ఆమె అధ్యక్షతన సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఆసుపత్రిలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఇద్దరు మహిళా డాక్టర్లను నియమించినట్లు తెలిపారు. మంత్రి కేటీఆర్ సహకారంతో ఆసుపత్రిని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, వైద్యాధికారులు సృజన్ శ్రీవాత్సవ్, సింధూజ, సుష్మ పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం


వెంకటస్వామిని అభినందిస్తున్న డీసీసీ అధ్యక్షుడు

వేములవాడ: కాంగ్రెస్ పార్టీకి నాయకులు, కార్యకర్తలే బలమని, వీరితోనే ప్రజల్లోకి వెళ్లే అవకాశాలుంటాయని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణానికి చెందిన సాగారం వెంకటస్వామి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా ఆయనను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

వేములవాడలో గడప గడపకు కాంగ్రెస్
పట్టణంలోని పలు వార్డుల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నిర్వహించారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

కోనరావుపేట: మండలంలోని వట్టిమల్లలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను ఫౌండేషన్ బాధ్యులు చెన్నమనేని వికాస్‌రావు-డాక్టర్ దీప శుక్రవారం ప్రారంభించారు. ప్రస్తుత రోజుల్లో స్వచ్ఛమైన నీరు లభించక అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. వీటి నుంచి ప్రజలను కాపాడేందుకే గ్రామాల్లో ప్యూరిఫైడ్ వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సర్పంచ్ స్వప్న, బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు, మాజీ సర్పంచ్ జెట్టి అంజయ్య, ఉపసర్పంచ్ పుంగంగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి


రాస్తారోకో చేస్తున్న ఆశా కార్యకర్తలు

ఎల్లారెడ్డిపేట: తమ న్యాయమైన డిమాండ్ల కోసం 12 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని ఆశా కార్యకర్తల అధ్యక్షురాలు ఓరుగంటి రాణి, గోవర్ధనగిరి గీత డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో శుక్రవారం ఆశా కార్యకర్తలు సిరిసిల్ల–కామారెడ్డి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. ఆందోళన చేస్తున్న కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ ఆశా కార్యకర్తలే దేవుళ్లని చెప్పిన సీఎం కేసీఆర్ నేడు కనీసం వారిని పిలిచి వారి సమస్యలపై మాట్లాడడం లేదన్నారు. మంత్రి కేటీఆర్ నియోజకవర్గంలో ఆశా కార్యకర్తలను కనీసం మహిళలు అని చూడకుండా అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌లలో నిర్బంధిస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పిస్తామన్నారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆశా కార్యకర్తలను రోడ్డుపై నుంచి లేపారు. కార్యక్రమంలో కార్యకర్తలు స్రవంతి, సరిత, నాయకులు గౌస్, లక్ష్మారెడ్డి, రాజేందర్, నాగరాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు


బతుకమ్మ చీరలను అందజేస్తున్న నాయకులు)

వీర్నపల్లి: మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలు, లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, గృహలక్ష్మి అనుమతి పత్రాలు, క్రీడాకారులకు క్రీడా కిట్లను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరుపేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 5,621 బతుకమ్మ చీరలు, 15 కల్యాణలక్ష్మి చెక్కులు, 321 గృహలక్ష్మి అనుమతి పత్రాలు, 17 క్రీడా కిట్లను అందజేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూల, జెడ్పీటీసీ కళావతి, సెస్ డైరెక్టర్ మల్లేశం, ఎంపీడీవో నరేశ్, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, ఏఎంసీ రాజిరెడ్డి, పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ కూయకముందే

- వడివడిగా శంఖుస్థాపనలు, ప్రారంభాలు


మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన

తంగళ్లపల్లి: ఎన్నికల కోడ్ కూయకముందే ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనుల్లో వేగంపెంచి శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో నిమగ్నమయ్యారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం అదేతంతు కొనసాగింది. పాపయ్యపల్లె గ్రామంలో రూ.5 లక్షల నిధులతో మహిళా సంఘ భవన నిర్మాణానికి ఎంపీపీ పడిగెల మానస సర్పంచ్ నక్క రేవతితో కలిసి భూమిపూజ చేశారు. లక్ష్మీపూర్‌లో సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీ ఆధ్వర్యంలో ప్రగతి ప్రాంగణం నిర్మాణానికి భూమిపూజ చేశారు. పద్మనగర్ గ్రామ పంచాయతీ భవనాన్ని ఆదివారం ప్రారంభించనున్నట్లు సర్పంచ్ ముదారి పోచయ్య తెలిపారు. మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుందని అందువల్లనే ఆగమేఘాలపై శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని చర్చ జరుగుతోంది.

ఆందోళనల హోరు

- సిరిసిల్లలో నిరసనల వెల్లువ


ఈ పంచాయతీ ఉద్యోగుల నిరసన

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆందోళనలు హోరెత్తాయి. ఈ పంచాయతీ వర్కర్లు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్టుకార్డులు రాశారు. వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిల్లో పనిచేసే ప్రాజెక్టు మేనేజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, జూనియర్ అసిస్టెంట్లకు పే స్కేలు అమలు చేయాలని కోరారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బండి స్వామి, గడ్డం శేషాద్రి, నర్సింగోజు శ్రీధర్, శాణగొండ రమేశ్, శ్రీనివాస్, రఘు పాల్గొన్నారు.

మల్కపేట రిజర్వాయర్‌కు నర్సయ్య పేరు పెట్టాలి
తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే కర్రోళ్ల నర్సయ్య పేరును మల్కపేట రిజర్వాయర్‌కు పెట్టాలని అఖిలపక్ష పోరాట కమిటీ జిల్లా చైర్మన్ రాగుల రాములు డిమాండ్ చేశారు. ఈమేరకు స్థానిక పాతబస్టాండులో అఖిలపక్షం నేతలు రాస్తారోకో చేపట్టారు. వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము, బీఎస్పీ నాయకులు అంకనిభాను, ఎనగందుల వెంకన్న, సీపీఐ కార్యదర్శి గుంటి వేణు, కంసాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న కార్మికుల వంటావార్పు
మధ్యాహ్న భోజన కార్మికుల ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని కోరుతూ అంబేడ్కర్ చౌరస్తాలో వంటావార్పు చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు, ఉపాధ్యక్షుడు పంతం రవి, మధ్యాహ్న కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు మీసలక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎస్.లక్ష్మి, సత్తయ్య, సావిత్రి, మల్లవ్వ, నర్సయ్య, మంజుల, రేణుక, కనకలక్ష్మి ఉన్నారు.


అంబేద్కర్ చౌరస్తాలో మధ్యాహ్నకార్మికుల వంటావార్పు

రోడ్డెక్కిన ఆశవర్కర్లు
నిరవధిక సమ్మెలో భాగంగా ఆశవర్కర్లు జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో రాస్తారోకో చేపట్టారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ ఆశవర్కర్లకు రూ.18వేల వేతనం చెల్లించాలని కోరారు. ట్రాఫిక్ జామ్ కావడంతో ట్రాఫిక్ ఎస్సై రాజు ఆందోళనకారులతో మాట్లాడి రాస్తారోకో విరమింపజేశారు. ఆశవర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేణి మంజుల, ప్రధాన కార్యదర్శి జయశీల, చంద్రకళ, లత, రాణి, లావణ్య పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ దత్తత గ్రామంలో సమగ్రాభివృద్ధి


ఫంక్షన్‌హాల్ పనులు ప్రారంభిస్తున్న గోపాల్‌రావు

ముస్తాబాద్: మంత్రి కేటీఆర్ దత్తత గ్రామం చీకోడు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు అన్నారు. మండలం చీకోడులో ముదిరాజ్, యాదవ సంఘాల ఫంక్షన్ హాల్స్ నిర్మాణానికి గోపాల్‌రావు స్వయంగా రూ.10 లక్షలు అందజేయగా శుక్రవారం పనులను ప్రారంభించి మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలోనే ఆదర్శ గ్రామంగా చీకోడును నిలిపేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఇప్పటికే మోడల్ పంచాయతీ భవనం, మహిళా భవనం, సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, స్కూల్ అదనపు గదులు, ఓవర్‌హెడ్ ట్యాంక్స్, యువజన సంఘాల భవనాలు నిర్మించుకున్నామన్నారు. కాగా రెండు మినీ ఫంక్షన్ హాల్స్ నిర్మాణాలకు స్వచ్ఛందంగా రూ.10 లక్షలు అందజేస్తున్న గోపాల్‌రావును గ్రామస్తులు ఘనంగా సన్మానించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సర్పంచ్ రజిత, ఎంపీటీసీ సవిత, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు కాంపెల్లి శ్రీనివాస్, యాదవ సంఘం అధ్యక్షుడు బొమ్మెన పర్శరాములు, ఏఎంసీ డైరెక్టర్ అంజనేయులు, ఉపసర్పంచ్ నాగరాజు, పడిగె అంజనేయులు, మాజీ సర్పంచ్ పోతిరెడ్డి రాజయ్య, సర్వర్, కొమ్ముబాలయ్య, సుధాకర్‌రెడ్డి, గణేశ్, రాజు, దేవయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

‘గృహలక్ష్మి’ లబ్ధిదారులకు ప్రొసీడింగులు అందజేత
గంభీరావుపేట: మండలంలోని కోళ్లమద్ది గ్రామంలో గృహలక్ష్మి పథకం కింద లబ్ధిదారులుగా ఎంపికైన వారికి శుక్రవారం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

పీసీలు ఎంపికైన డిగ్రీ విద్యార్థులకు అభినందనలు
వేములవాడఅర్బన్: వేములవాడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని నాగరాణి, అలాగే 2017–20 బ్యాచ్ విద్యార్థినిలు శివజ, కళ్యాణిలు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడంతో ప్రిన్సిపాల్ పద్మజ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

అరెస్టులు అప్రజాస్వామికం
తంగళ్లపల్లి: మండల కేంద్రంలో శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పర్యటన సందర్భంగా ప్రతిపక్ష పార్టీల నాయకులను ముందస్తు అరెస్టు చేయడాన్ని బీజేపీ నాయకులు ఖండించారు. అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం అని వాఖ్యానించారు.. బీజేపీ మండల అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్, జిల్లా అధికార ప్రతినిధి కొత్త శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, పట్టణ అధ్యక్షుడు గంగు అనిల్, ఓబీసీ మోర్చా సూదుల కిషన్, డాన్ శ్రీనులను అక్రమంగా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముస్తాబాద్: మండలంలోని మొర్రాయిపల్లెలో గృహలక్ష్మి ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు సర్పంచ్ సడిమెల సుజాత, ఉపసర్పంచ్ మెంగని శ్రీనివాస్ శుక్రవారం పంపిణీ చేశారు.

బతుకమ్మ చీరలు పంపిణీ


ముస్తాబాద్: మోహినికుంటలో ..


తంగళ్లపల్లి: కస్బేకట్కూర్‌లో..


ఎల్లారెడ్డిపేటలో ..

ముస్తాబాద్: మండల కేంద్రంతో పాటు మోహినికుంట, మొర్రాయిపల్లె, పోతుగల్ గ్రామాల్లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో సర్పంచులు సుమతి, వనజ, సుజాత, ఉపసర్పంచులు రవీందర్‌గౌడ్, మెంగని శ్రీనివాస్, సంధ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రుద్రంగి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంగం స్వరూపారాణి పంపిణీ చేశారు. సెస్ డైరెక్టర్ గంగారాం, ఎంపీడీవో మాలోతు శంకర్, ఎంపీవో సుధాకర్, కోఆప్షన్ మెంబర్ జెమీలా బేగం, కార్యదర్శి రాందాస్, నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మహిళలకు ఎంపీపీ పిల్లి రేణుక, జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. సర్పంచులు నేవూరి వెంకట్‌రెడ్డి, ఆజ్మీరా రజిత, రాధారపు పుష్పల, ఎంపీటీసీలు నాగరాణి, అనసూయ, పట్టణ అధ్యక్షుడు బండారి బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ చైర్ పర్సన్ పూసపెల్లి సరస్వతి ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్‌లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సర్పంచ్ కల్యాణి బాధిత కుటుంబాలకు శుక్రవారం పంపిణీ చేశారు. ఉమ్మనవేని లావణ్యకు రూ.25 వేలు, అల్వాల వేణుకు రూ.29 వేలు, గట్ల జ్యోష్నకు రూ.32 వేలు అందజేశారు.

వీర్నపల్లి: మండలం బావుసింగ్‌తండా గ్రామంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. బానోత్ మంగిలాల్ రూ.60 వేలను అందజేశారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్, ఎల్లారెడ్డిపేటలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు వెంకట్‌రెడ్డి, పుష్పల, నాయకులు పాల్గొన్నారు.

రూ.10 వేల సాయం

బోయినపల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన బొంగోని ప్రశాంత్ కుమారుడు కన్నయ్య (6) వైద్య ఖర్చుల నిమిత్తం గంగాధర మండలం మల్లాపూర్‌కు చెందిన నాయకుడు తూడి లచ్చయ్య శుక్రవారం సాయంత్రం రూ. 10 వేలు కుటుంబ సభ్యులకు అందించారు. టీఎల్ యువసేన ద్వారా సాయం చేసినందుకు బాలుని తండ్రి ప్రశాంత్ తూడి లచ్చయ్యకు కృతజ్ఞతలు తెలిపాడు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
సిరిసిల్ల జిల్లా: 9951602934, 9010610963
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
సిరిసిల్ల : రఘు - 7331119957
వేములవాడ : నవీన్ - 7997958211
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899